సంక్రాంతి సంబరాలు

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో సంక్రాంతి పండుగను ప్రజలు మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం కనుమ పండుగతో వేడుకలు ముగిశాయి. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా గాలి పటాలను ఎగరవేస్తూ ఉత్సాహంగా గడిపారు. ప్రతి ఇంటా పిండి వంటలు ఘుమఘుమలాడాయి. ఇళ్లముందు వేసిన రంగురంగుల ముగ్గులు కనువిందు చేశాయి. అపార్ట్‌మెంట్ల వారీగా కలిసికట్టుగా పండుగ వేడుకలను జరుపుకొన్నారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


పతంగులు ఎగురవేసిన రాష్ట్ర కురుమ యువజన సంఘం అధ్యక్షుడు తూంకుంట అరుణ్, ఉమార్


గోషామహల్‌లో.. జాగృతి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసు ముదిరాజ్


ఇంటి ముందు వేసిన ముగ్గును పరిశీలిస్తున్న చిన్నారి


చిన్నారికి పండ్లు ఫలహారాలతో వద్దిస్తున్న ప్రముఖ యోగా గురువు బొడ్డు మనోహర్


బేగంబజార్‌లో.. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, లడ్డూ యాదవ్, మహిపాల్‌రెడ్డి


కొత్త పెళ్లి కూతురు కైలాస పర్వతం నోము


పతంగులను ఎగరవేస్తున్న ఎన్‌ఆర్.లక్ష్మణ్‌రావు తదితరులు


గోల్కొండలో.. శ్రీకాంత్‌చారి తదితరులు


గోషామహల్‌లో.. బీజేవైఎం కన్వీనర్ సోమ రాజాసింగ్


పతంగులను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎమ్మెల్సీ రెహ్మత్ బేగ్, రాజేశ్వర్‌రావు


విజయనగర్‌కాలనీలో..


ధూల్‌పేట్‌లో..


సీతారాముల ముగ్గువేసిన డాక్టర్ అనిత


మాగ్రాలో..


మంగళ్‌హాట్‌లో వాసు గ్రూమ్ మెడికల్ సంస్థ అధినేత బెజుగమ్ రమేష్‌గుప్తా


గుడిమల్కాపూర్‌లో..

అయోధ్య రామాలయ నిర్మాణం అపూర్వ ఘట్టం

గోల్కొండ: అయోధ్యలో శ్రీ రామాలయ నిర్మాణం దేశ చరిత్రలోనే ఓ అపూర్వ ఘట్టమని బీజేపీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్ అన్నారు. అమర్‌సింగ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయనను గుడిమల్కాపూర్‌లో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22న ప్రతి హిందువు దీపావళి జరుపుకోవాలని తమ ఇళ్లను, ఇంటి పరిసరాలను దీపాలతో అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జి.సునీల్‌యాదవ్ ఉన్నారు.


అమర్‌సింగ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్‌తో పాటు పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మజహరుల్లా అన్నారు. మంగళవారం ఆసుపత్రిలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే కౌసర్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో పెయింటింగ్ పనులతో పాటు ఇతర పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు.


పనులను పరిశీలిస్తున్న డాక్టర్ మజహరుల్లా తదితరులు

కేలండర్ ఆవిష్కరణ

గోల్కొండ: శ్రీ కోవెల రంగనాయక స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈ.శ్రీనివాసరాజు అన్నారు. సాలర్‌జంగ్ కాలనీ తిరుపల్లి గడ్డలోని కోవెల రంగనాయక స్వామి ఆలయ కేలండర్‌ను మంగళవారం ఆయన భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..ఎంతో ప్రాచీన చరిత్ర గల ఈ ఆలయాన్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయ కమిటీ మాజీ సభ్యులు ఎస్.జనార్దన్, జగన్నాథం, ఎం.నర్సింహ, ఈ.విజయబాబు, బాబురావు, శ్రీకాంత్, ఏ.అశోక్‌కుమార్ తదితరులున్నారు.



అమ్మవారికి వెండి కిరీటం



గౌలిపురా: వివేకనందనగర్‌లోని శివ నాగలింగేశ్వర ఆలయంలో అమ్మవారికి ఆలయ ధర్మకర్త ఎస్.బి.మోహన్ కుమార్ ఆధ్వర్యంలో వెండి కిరీటాన్ని అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

గోల్కొండ: అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం నానల్‌నగర్ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్వాన్ నియోజకవర్గంలోని ప్రతి బస్తీ, కాలనీలో తాను స్వయంగా పాదయాత్రలు చేస్తూ సమస్యలు తెలుసుకుంటున్నాన్నారు. ఆ సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరిస్తున్నానన్నారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, బల్దియా అధికారులు, మజ్లిస్ నాయకులు మజీద్ తదితరులు ఉన్నారు.


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

22న అయోధ్యరాముడి పూజలు

జియాగూడ: ఈనెల 22న జియాగూడ డబుల్‌బెడ్ రూమ్ అంబేద్కర్ భవన్‌లో అయోధ్యరాముడి పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సనాతన హిందూ ఆలయాల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పి.యాదగిరి ముదిరాజ్, అధ్యక్షుడు యమన్‌సింగ్, కోశాధికారి సీహెచ్. కాశిబుగ్గ బాబన్న అన్నారు. మంగళవారం జియాగూడలో బీఆర్‌ఎస్ కార్వాన్ అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు మంగి కిశోర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల మధ్య ప్రధాని మోదీ చేతుల మీదుగా అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతోంది. ఈ సందర్భంగా సనాతన హిందూ ఆలయాల పరిరక్షణ సమితి ద్వారా జియాగూడ డబుల్‌బెడ్‌రూమ్‌లో అయోధ్య రాముడి పూజలు, మహా అన్నదాన కార్యక్రమం, భజన, ఊరేగింపు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


బ్రోచర్ అందుకుంటున్న మంగి కిశోర్‌కుమార్

ఘనంగా మల్లన్న కల్యాణ మహోత్సవం

జియాగూడ: జియాగూడలోని మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం రుద్రాభిషేకం, మల్లికార్జున స్వామి బిల్వార్చన, సహస్రనామార్చన భ్రమరాంబ దేవి కుంకుమార్చన, గంగతెప్ప, సాయంత్రం మల్లికార్జున స్వామి భ్రమరాంబ దేవి, గొల్ల కేతమ్మల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. సదర్, అగ్నిగుండాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పూజారి బండారి నారాయణగారి మల్లేశం ఆధ్వర్యంలో కొనసాగాయి.




డీసీ సరితకు సన్మానం

చార్మినార్: చార్మినార్ సర్కిల్–9 డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎల్.సరితను చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేశ్ మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. చార్మినార్ పరిధిలో ప్రజా పాలన సందర్భంగా అందిన దరఖాస్తుల డాటా ఎంట్రీ విషయాన్ని డీసీని అడిగి తెలుసుకున్నానన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా డాటా ఎంట్రీ ఉండాలనే విషయాన్ని ఆమెకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.


డీసీని సన్మానిస్తున్న వెంకటేశ్

కవులు, కళాకారులకు సత్కారం


కళాకారులను సత్కరిస్తున్న ఉపాధ్యక్షులు వనం సత్తేందర్, కార్యదర్శి హన్మంతరావు

అబిడ్స్: కవులు కళాకారులను ప్రోత్సహించేందుకు ఎగ్జిబిషన్ సొసైటీ కృషి చేస్తుందని ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్తేందర్, కార్యదర్శి బి.హన్మంతరావు, కోశాధికారి ఏనుగుల రాజేందర్‌కుమార్ పేర్కొన్నారు. 46 రోజుల పాటు కొనసాగే ఎగ్జిబిషన్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కవులు, కళాకారులకు తగిన విధంగా సొసైటీ ఆధ్వర్యంలో సహకారాలు అందిస్తున్నామన్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రసిద్ధ సాహితీవేత్త, భారత్ కళారత్న వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనం అందరిని అలరించింది. సత్తేందర్, హన్మంతరావు, రాజేందర్‌కుమార్ కళాకారులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి చంద్రజీత్ సింగ్, సలహాదారులు గులామ్ అహ్మద్, కన్వీనర్ ఎం.హైదర్ పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి



గన్‌ఫౌండ్రీ: వైద్యుల నిర్లక్ష్యంతో మూడురోజుల పసికందు మృతిచెందిన ఘటన మంగళవారం అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తల్లిదండ్రులు, అబిడ్స్ పోలీసుల వివరాల ప్రకారం..మహబూబ్‌నగర్ టౌన్‌కు చెందిన సాయికుమార్, అనూష దంపతులకు నాలుగురోజుల క్రితం ఫెర్నాండేజ్ ఆస్పత్రిలో పండంటి బాలుడు జన్మించాడు. 3.5 కేజీల బరువుతో బాలుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నాడని తల్లిదండ్రులు తెలిపారు. మూడురోజుల క్రితం ఆరోగ్యంగా ఉన్న బాబు మంగళవారం ఉదయం చనిపోయాడని వైద్యులు తెలపడంతో తల్లిదండ్రులు నిర్ఘాంతపోయారు. శ్వాస తీసుకునే క్రమంలో కొంత ఇబ్బంది అవుతుందంటూ ఆసుపత్రి సిబ్బంది ముక్కు ద్వారా మోతాదుకు మించి ఇంజెక్షన్స్ వేయడంతో బాబు మృతి చెందాడని బంధువులు ఆరోపించారు. బాబు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతూ బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు దీంతో అబిడ్స్ పోలీసులు వచ్చి బంధువులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. బాబు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

నివాళి

చార్మినార్: మాజీ కేంద్ర మంత్రి దివంగత ఎస్.జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో పాతబస్తీ నుంచి తనతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించినట్లు టీపీసీసీ మాజీ కార్యదర్శి కె.ఎస్.ఆనంద్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్సి తదితరులతో కలిసి స్ఫూర్తి స్థల్‌లో ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించినట్లు ఆయన తెలిపారు.


నివాళులర్పిస్తున్న కె.ఎస్.ఆనంద్‌రావు

బాలుడి అదృశ్యం


మహ్మద్ కైఫ్ షరీఫ్

గౌలిపురా: తల్లి మందలించడంతో ఓ బాలుడు అదృశ్యమైన ఘటన భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం..తలాబ్‌కట్టా నషేమాన్‌నగర్‌కు చెందిన మహ్మద్ బిలాల్ షరీఫ్ కుమారుడు మహ్మద్ కైఫ్ షరీఫ్ (13) జహంగీర్‌నగర్‌లోని మదర్సాలో చదువుతున్నాడు. ఈ నెల 15న కైఫ్ షరీఫ్ అమ్మాయితో చాటింగ్ చేస్తుండంతో తల్లి రేష్మా బేగం గమనించి మందలించాడు. అనంతరం కైఫ్ షరీఫ్ ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి కనిపించకుండా పోయాడు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు స్థానిక ప్రాంతాలు, స్నేహితులు, బంధువుల వద్ద వాకబు చేయగా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. దీంతో తన కుమారుడు కనిపించడం లేదని రేష్మా బేగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడి మృతి

నాంపల్లి: రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడు మృతి చెందిన ఘటన నాంపల్లి రైల్వే పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..25 ఏళ్ల వయస్సు గల ఓ గుర్తు తెలియని యువకుడు హైటెక్‌సిటీ–హఫీజ్‌పేట రైల్వేస్టేషన్ల మధ్యలో రైలు పట్టాలు దాటుతుండగా అటుగా వచ్చిన గుర్తు తెలియని రైలు ఢీకొట్టింది. దీంతో అతడి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతుడి ఒంటిపై తెలుపు, నీలం రంగు గీతల చొక్కా, నలుపు రంగు జీన్స్ ప్యాంటు ధరించినట్లు పోలీసులు తెలిపారు.

చైనా మాంజాను నిషేధించడంలో అధికారుల వైఫల్యం

నాంపల్లి: నిషేధిత చైనా మాంజాను వ్యాపారస్తులు అడ్డగోలుగా విక్రయిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు పూర్తిగా అడ్డుకోలేకపోయారని సామాజికవేత్త కె.ఎల్.శ్రీనివాస్ రావు ఆరోపించారు. చైనా మాంజా వ్యాపారుల అరాచకాలకు ఒక ఆర్మీ అధికారి మృతి చెందడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చైనా మాంజాను పూర్తిస్థాయిలో నిషేధించి ఉంటే ఆర్మీ అధికారి ప్రాణాలతో బయటపడేవారని పేర్కొన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడే అధికారులు స్పందించి మూకుమ్మడిగా కేసులు బనాయిస్తున్నారే తప్పా మాంజాను నిషేధించాలనే చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు.


చార్మినార్ వద్ద వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం



దబీర్‌పురా: చార్మినార్ కట్టడం వద్ద వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంగళవారం చార్మినార్ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేఘురాణి అగర్వాల్, బీజేపీ నాయకులు డి.నరహరి, పవన్ మిశ్రా, అశోక్ గాంధబు, ఆర్.శ్రీధర్ యాదవ్, మీర్ ఫిరాసత్ అలీ బాక్రీలు సందర్శించారు. ఈ స్టాళ్లలో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు.



ముగిసిన అంతిమ యాత్ర


అంతిమ యాత్రలో బేలా కోవా అసోసియేషన్ ప్రతినిధులు మధుసూదన్ యాదవ్ తదితరులు

చార్మినార్: అక్కన్న మాదన్న ఆలయ కమిటీ గౌరవ సభ్యులు, ప్రముఖ కోవా వ్యాపారి విజయ్ కుమార్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య మంగళవారం పురానాపూల్ హిందూ శ్మశాన వాటికలో ముగిశాయి. అక్కన్న మాదన్న ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్ సోదరుడైన విజయ్‌కుమార్ మృతి పట్ల పలువురు అధికార, అనధికార ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు. ముఖ్యంగా బేలా కోవా అసోసియేషన్ ప్రతినిధులు మధుసూదన్‌యాదవ్‌తో పాటు శంకర్ యాదవ్, గులాబ్ సింగ్, కిరన్, పాయప్ప, గణేష్ సింగ్, విక్కీ, ప్రశాంత్, దేవేందర్, ప్రవీన్, కె.రాజు తదితరులు అంతమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు.